

కుమ్రం భీం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీటీసీ అజయ్‌కుమార్

# మహనీయుల చరిత్రే స్ఫూర్తి

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు
- దాబా గ్రామంలో కుమ్రం భీం విగ్రహావిష్కరణ

వాంకిడి, అక్టోబర్ 25 : ఆదివాసుల కోసం పోరాడిన మహనీయుడు కుమ్రం భీం చరిత్రే భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. వాంకిడి మండలం దాబా గ్రామ పంచాయతీలో బుధవారం భీం విగ్రహాన్ని జడ్పీటీసీతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. జల్ జంగల్ జమీన్ నినాదంతో కుమ్రం భీం ఉద్యమించి, వీరమరణం పొందాడన్నారు. కుమ్రం భీం ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక అని పేర్కొన్నారు. ఆదిలాబాద్ అడవుల్లో భీం పోరాటం జరిగి నేటికి 73 ఏండ్లు పూర్తి కావస్తున్నదని తెలిపారు. బ్రిటీష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సాముండా సంతాల్లు, తిరుగుబాటు చేశారన్నారు. ఆదివాసుల క్షేమం కోసం చివరి దాకా పోరాడిని గొప్ప యోధుడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కే సుమిత్ర, ఎంపీటీసీ మారుతి, సింగిల్ విండో చైర్మన్ జాబోరే పెంటు, కుర్సెంగె మోత్తీరామ్ రాయిసెంటర్ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచ్‌లు దేవ్‌రావు, కిష్టు, కే జంగు, ఉప సర్పంచ్‌లు సోయం భీంరావ్, ఆదివాసులు తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న పోలీసులు

# రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవండి

హాజీపూర్, అక్టోబర్ 25 : రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని 13వ ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్ బాష అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గుడిపేట 13వ ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్‌లో బుధవారం పోలీసులతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన హాజరై, మాట్లాడారు. అన్ని దానాల్లో రక్తదానం మిన్న అని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని సూచించారు. ఈ శిబిరంలో 25 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు కమాండెంట్ తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన కానిస్టేబుళ్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ వైద్యులు శ్రీధర్, సంతోష్ సింగ్, ఆర్ఐలు కుమార స్వామి, మారుతి, గోపి, రవి, భాస్కర్, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, కమిటీ సభ్యుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 28న వేలం

గర్మిళ్ల, అక్టోబర్ 25 : మంచిర్యాల ఆర్టీసీ డిపో పరిధిలోని కార్గో సెంటర్‌లో వినియోగదారులు తీసుకుపోకుండా ఉన్న పార్శిళ్లకు ఈ నెల 28న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్గో సర్వీస్ ద్వారా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్శిళ్లను కొంత మంది వినియోగదారులు తీసుకెళ్లలేదని పేర్కొన్నారు. వాటిని ఈ నెల 28న ఉదయం 11 గంటలకు డిపో ఆవరణలో వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# అన్యాయం చేస్తే సహించం

- రౌడీలు, కబ్జాదారులకు నియోజకవర్గంలో స్థానం లేదు
- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు
- హాజీపూర్ మండలంలో ప్రచారం
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



లక్షెట్టిపేట రూరల్ : బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు

హాజీపూర్, అక్టోబర్ 25 : ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. కొండాపూర్, పెద్దంపేట, బుద్దిపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పెద్దంపేట గ్రామానికి చెందిన పెంద్రం విజయలక్ష్మి.. శివారులోని సర్వే నంబర్ 22లో గల తన భూమిలోని 3.16 ఎకరాలను పడ్తన్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ రామారావు ఆక్రమించుకున్నాడని, న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరింది. ఈ సందర్భంగా దివాకర్‌రావు మాట్లాడుతూ.. ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని పరోక్షంగా హెచ్చరించారు. రౌడీలు, గుండాలు, భూకబ్జాదారులకు నియోజకవర్గంలో స్థానం లేదన్నారు. ప్రజల భూములు ఎవరైనా కబ్జా చేస్తే నేరుగా పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేస్తున్నారన్నారు. అలాంటి బీఆర్ఎస్‌కు ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రేమ్‌సాగర్‌రావు 2006లో తనపై పోటీ చేయబోనని ఆయన కొడుకుపైనా, ఇష్ట దైవంపైనా ఒట్టువేశాడన్నారు. కానీ, పదవి కోసం ఇప్పుడు పోటీకి సిద్ధమయ్యాడని విమర్శించారు. బ్యాంకులకు అప్పు ఎగ్గొట్టిన ఘనత ఆయనదేనని ఆరోపించారు. పదవుల కోసం తప్పుడు పనుల చేసే వారిని తరిమికొట్టాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మొగిళి శ్రీనివాస్, బుద్ధిపల్లి సర్పంచ్ అన్నం మధుసూదన్ రెడ్డి, దొనబండ సర్పంచ్ జాడి సత్యం, స్థానిక ఎంపీటీసీ జాడి వెంకటేశ్, కర్నమామిడి పీఏసీఎస్ చైర్మన్ కొట్టె సత్తయ్య, నాయకులు బేతు రవి, అల్లంల నాగయ్య, అంబటయ్య, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు..

లక్షెట్టిపేట రూరల్, అక్టోబర్ 25 : మండలంలోని రంగపేట, హన్మంత్‌పల్లి గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో యువకులు ఎమ్మెల్యే దివాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా తన నివాసంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేసిన, చేస్తున్న అభివృద్ధి, ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు ఆకర్శితులై, నాయకులు, యువకులు పార్టీలో చేరుతున్నారన్నారు. గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సుమారు వంద మందికి పైగా పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు చుంచు చిన్నయ్య, ఉపాధ్యక్షుడు అంకతి రమేశ్, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి అనీల్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలే నా బలం.. బలగం

- ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తా
- సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
- సిర్పూర్(టీ)లో బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశం
- పార్టీలో చేరిన 50 మంది కార్యకర్తలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

సిర్పూర్(టీ), అక్టోబర్ 25 : 'నియోజకవర్గ ప్రజలే నా బలం.. నా బలగం.., ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా..' అని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మండల కేంద్రంలోని జీషాన్ గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. సిర్పూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. దేశంలో ఎక్కడా లేని పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకా మ్యానిఫెస్టోలో పొందుపర్చిన అన్ని అంశాలను అమలు చేస్తుందన్నారు. మరోమారు సిర్పూర్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని, ఎమ్మెల్యేగా మరో సారి గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్నికల నేపథ్యంలో వచ్చే దొంగలు, బాబాలను నమ్మవద్దని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, ఎంపీటీసీ సుహేల్ అహ్మద్ పార్టీలో చేరగా, కండువా కప్పి ఆహ్వానించారు. ఆయనతో పాటు 50 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. అలాగే మండలకేంద్రానికి చెందిన దుర్గం అరవింద్ ఆధ్వర్యంలో యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు నామినేషన్ కోసం తమ వంతుగా రూ.1,116ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తుకారాం, చీలపల్లి సర్పంచ్ యాదగిరి బ్రహ్మయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు కీజర్‌హుస్సేన్, పార్టీ నాయకులు బొమ్మన శ్రీనివాస్, అజ్మీర మహేందర్ నాయక్, ప్రేంసాగర్ గౌడ్, తులసీరామ్, నజర్ అహ్మద్, చౌదరి నానాజీ, పిప్రె రాందాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోల్డెన్ జూబ్లీ

గర్మిళ్ల, అక్టోబర్ 25 : జిల్లా కేంద్రంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల 1974, అక్టోబర్ 24న ప్రారంభమై, 49 ఏండ్లు పూర్తిచేసుకున్నదన్నారు. 50వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా మంచిర్యాల ప్రముఖులు కీర్తి శే షులు లయన్స్ జీ నరసింహా రెడ్డి, జీ హనుమంతారావు, రత్నారెడ్డి, ముత్యాల శంకర య్య, మోటూరి నారాయణ, వాసుదేవ కేడి య, డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ పీ నారాయ ణ చిత్ర పటాలతో కూడిన ఫ్లెక్సీని విడుదల చేసినట్లు చెప్పారు. అనంతరం కేక్ కట్ చేసి, శీతాకాలం సందర్భంగా 100 మంది పేదలకు బ్లాం కెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయ న్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రోగ్రాం చైర్‌పర్సన్ వీ మ ధుసూదన్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు